# ఆనందబాష్పాలు

### సూర్యప్రసాదరావు

"అన్నార్తులకు పిడికెడు బియ్యం వెయ్యండమ్మా!

కట్టు గుడ్డలేని సోదరులకు పాత చొక్కాలుంటే యివ్వమ్మా!

మీరేమి యిచ్చినా పుచ్చుకుంటాం ఓ పాత బనీను పాంట్ షర్ట్ లుంగీ చీర గౌను పిల్లల చొక్కా ఏదైనా సరే సంతోషంగా పుచ్చుకుంటాం

'ఏమీ లేదనుకుంటే మీరు యీపూటకు వండుకునే బియ్యంలో ఓపిడికెడు వెయ్యండి

భోం చేసి నాలుగు రోజులైంది కప్పుకోడానికి ఓ చీరలేదు ఓ చొక్కా లేదు దయచూపించండమ్మా

దైన్యం మూర్తీభవించిన గద్గదస్వరాలు విషాదం గూడు కట్టుకొన్న పరిశుభ్రమైన వదనాలు

అడుక్కొంటున్నది వారికోసం కాదని ప్రతీ ఒక్కరికీ తెలిసి పోతుంది . వారిని చూస్తుంటే ఖరీదైన దుస్తులు టక్ చేసిన షర్ట్‌లు పాలిష్ చేసిన బూట్లు పాలిఎస్టర్ చీరలు హైహీల్స్ చెప్పులు

వరద బాధితుల సహాయనిధికోసం ప్రతీగుమ్మం ముందు జాలిగా దీనంగా తామే వరద బాధితులమనే దైన్యంగా జోలి చాచి అడుగుతున్న వారంతా ఇరవై సంవత్సరాల లోపు వారే!

సూర్యుడు యింకా ఉదయించక ముందే ఆ గ్రామంలోకి అడుగు బెట్టారు సహాయ సేకరణా పథకం క్షణాల్లో సిద్ధమైంది ఇరవై మంది విద్యార్థులున్న ఆ బ్యాచీకి నలుగురు అధ్యాపకులు పర్యవేక్షకులు. ఆగ్రామంలోకి ప్రవేశించడం ఆలస్యం. మొట్ట మొదట ఆ అధ్యాపకులు ఆ గ్రామ ప్రముఖునివద్దకు వెళ్ళారు విషయం వివరించారు తమకు తోడుండవలసిందిగా అభ్యర్థించారు తమను గ్రామానికి పరిచయం చేయమన్నారు

అబ్బే! మాగ్రామంలో ఏమొస్తుందండీ మూడు సంవత్సరాల నుండీ పంటలు లేవు మేమే కరువులో ఉన్నాము మాకెవరైనా యిస్తే తీసుకుంటాం

అది నిజమే కావొచ్చుండీ! కానీ ఆ బాధితులకు పిడికెడు మెతుకులు లేవు కట్టుకోవడానికి గోచీ తప్ప లేదు మనకున్న దానిలోనే మనం సాయం చేయవచ్చు ప్రతీ యింటి ముందు మా విద్యార్థులు 'బిచ్చ' మెత్తుతారు ఎంత వస్తే అంత తీసుకు వెళ్తాం మీరు 'ఊ' అనండి అదేచాలు మీరు మాతో వస్తే మరీ సంతోషం

నాకంత తీరిక ఎక్కడి దండీ పార్టీ మీటింగ్‌కు యింకో అరగంటలో హాజరవ్వాలి మీరు 'అడుక్కుంటామంటే' నాకు అభ్యంతరమేముంటుంది? మీ యిష్టం!

ఇంతలో లెక్చరర్ల ఆజ్ఞ నందుకొని బయట వెయిట్ చేస్తున్న విద్యార్థులు బ్యానర్ గోనె సంచులతో సహా . లోపలికి వచ్చారు

మీ వంతు తృణమో పణమో మీరూ యివ్వండి

ఒరే రంగన్నా! అమ్మగారినడిగి పాత బట్టలుంటే తెచ్చి యివ్వు

బియ్యం ఏమయినా పెట్టండి

చెప్పాను గదా? మేమే కరువులో ఉన్నామని' త్రిబుల్ ఫైవ్ సిగరెట్ అంటించాడా విలేజ్ వి ఐ పి

ఎంతో దూరం నుండి వచ్చిన వాళ్ళకు 'టీ' నీళ్ళయినా యిద్దామన్న సద్బుద్ధి కలుగ లేదు

రంగన్న యిచ్చిన పనికి రాని నాలుగు పాత బట్టల్ని తీసుకొని ఆగ్రామంలో కార్యక్రమానికి ఉపక్రమించారు

గ్రామంలోకి ప్రవేశించే ముందు టౌన్‌లో త్రాగిన టీ నీళ్ళే! యింకా ఆహారం లేదు క్రమేపీ సూర్యుడు నెత్తి మీద కొస్తున్నాడు క్రమంగా నిండుతున్న గోనె సంచులు

నాలుగు బ్యాచీలుగా విడిపోయి గ్రామం నలు మూలల్లో సేకరిస్తున్న విద్యార్థులు

చెమటకు బట్టలు తడిసిపోతున్నాయి ముఖాలు జిడ్డోడుతున్నాయి ఎఱ్ఱని ఎండలో ఎండ కన్నెరుగని కన్నెలు సైతం జాతీయ సేవ చేస్తున్నారు

కనిపించిన ప్రతీ మనిషికీ వరద సృష్టించిన బీభత్సం వివరిస్తున్నారు జరిగిన నష్టాల అంచనాలు చెబుతున్నారు అడ్రెస్‌ల ఆచూకీ అందని వాళ్ళ గురించి ఆలోచింప చేస్తున్నారు

పెదవి విరిచి వెళ్ళిపోయే వారు కొందరు

చెవులప్పగించి వినే వాళ్ళు కొందరు

'అయ్యో పాపం ఎంత అన్యాయం జరిగింది లిప్ సింపతీతో దాటి పోయేవారు కొందరు

ఒక్కక్షణం తటపటాయించకుండా తృణమో , పణమో . యిచ్చి వెళ్ళి పోయే వారు కొందరు

ద్రవీ భూత హృదయంతో వాళ్ళతో బాటు తాము కూడా కొన్ని యిళ్ళు తిరిగి తగిన సహాయం చేయమని' అర్థించేవారు కొందరు

విద్యార్థులు, విద్యార్థినులు అడిగే విధానానికి స్పందించే వాళ్ళే ఎక్కువ కొన్ని యిళ్ళు బియ్యం వేశాయి కొన్ని మిర్చియిచ్చాయి పప్పో చింతపండో తాము కలిగింది పెట్టక పోవడం లేదు పాతగుడ్డలతో బాటు క్రొత్త బట్టలు యిచ్చిన మధ్య తరగతి మందహాసులు సైతం లేక పోలేదు

క్రమేపీ గోనె సంచులు నిండుతున్నాయి

కానీ . తిరిగే వారి ఆకలీ దాహం తీరడం లేదు

కొంచెం దాహం యిప్పించండమ్మా ఓ డాబా యింటి ముందు అప్పటికీ ఓ విద్యార్థి అడిగాడు

చేయి వీలుకాదు వెళ్ళు తలుపు తెరవకుండానే సమాధానం

ఎలా విన్నారో, ప్రక్కనున్న పూరింటి నుండి ఓ చెంబుతో చల్లని నీరు గ్లాసులు దాహంతో నున్న వాళ్ళకు అమృతంలా వుంది ఆప్యాయంగా యివ్వబట్టేమో

ఇంతలో ఆ యింటావిడ బయటకు వచ్చింది

బాబూ! ఓ పది నిమిషాలు ఆ వేప చెట్టు క్రింద కూర్చోండి మంచం వేస్తాం కొంచెం టీ నీళ్ళతో గొంతు తడుపు కుందురుగాని

మీకెందుకమ్మా! అంత శ్రమ! మా దారిన మేం పోతాంలే!

ఫరవాలేదు బాబూ! మీరు శ్రమ పడడం లేదూ మాలాంటి వాళ్ళ కోసం. ఒక్క పది నిమిషాలు టీ తయారౌతుంది

చల్లని వేపచెట్టు నీడ ఐదు గంటల వారి శ్రమకు ఐదు నిమిషాల్లో మరువ చేసింది పదినిమిషాలు ఆట విడుపు యిష్టాగోష్ఠి!

టీ అద్భుతంగా ఉంది ఆప్యాయత ఆకులతో కాచింది గదా! వారి నుండి శలవు తీసుకొని మళ్ళీ కార్యక్రమం మొదలు పెట్టారు

సమయం ఒంటి గంట కావొస్తుంది

ఓ బ్యాచీకి సంబంధించిన విద్యార్థి రొప్పుతూ వస్తున్నాడు

ఏమయ్యా ఏమయింది?

అక్కడ . భోజనానికి అందరినీ రమ్మంటున్నారుసార్! వంటలు తయారైపోయాయి

'ముందు మీరేమయినా ఆర్డర్ యిచ్చారా

లేదుసార్! ఓ యింటి ముందు తొమ్మిది గంటలప్పుడు అడిగారు 'మీరెంత మందని' లెక్క చెప్పాను ఈ పూట మాయింట్లోనే అందరికీ భోజనం అన్నారు వంటలయిపోయాయి భోజనానికి రండి' అని కబురు

అన్ని బ్యాచీల వాళ్ళు అక్కడే కలుసుకున్నారు

మీరేమేమి సేకరించారంటే మీరేమేమి సంపాదించారంటూ ఉత్సాహంగా ప్రశ్నలూ సమాధానాలూ

ఆ గృహస్థు ఆహ్వానంతో అందరూ కాళ్ళు చేతులు కడుగు కొని యింట్లోకి ప్రవేశించారు

మట్టి గోడల మీద సున్నంపూత మట్టి నేల అయినా శుభ్రంగా అలికి ముగ్గులు పెట్టి వుంది ఇంటివారు ఒకటో రెండో . పీటలు వేయగలిగారు అందరూ నేల మీదే చదికిల బడి పోయారు,

విస్తరాకులలో వడ్డన జరిగి పోతోంది

పప్పు కూర పులుసు చారు ఆవకాయ పెరుగు భోజనం షడ్రసోపేతంగా వుంది

భోజనాలై పోవడంతో అందరూ ఆకులు ఎత్తివేయడానికి సిద్ధపడుతున్నారు

దయచేసి ఎవరూ ఆకులు తీయకండి వాటిని నేను ఎత్తించి వేస్తాను

ఇంటి యజమాని మాటలు అందరికీ ఆశ్చర్యం కలిగించాయి పల్లెల్లో యిలా జరగడం విశేషమే!

మా ఎంగిలాకులు మీరు తీసి వేయడం ఓ విద్యార్థి నసిగాడు

ఫరవాలేదు బాబూ! భోజనం చేసిన తరువాత ఆకులు తిన్న వారి చేత ఎత్తించి వేస్తే అన్నదాన పలం దక్కదు పలం గురించి కాక పోయినా మీ లాంటి వాళ్ళకు భోజనం పెట్టిన తృప్తి ఉండదు

అందుకని దయచేసి ఎవరూ ఆకులు తీయకండి

అందరూ చేతులు కడుగుకొని సేదదీరేసరికి మరో అరగంట ఆయన ముకుళిత హస్తాలతో అందరికీ వీడ్కోలు చెప్పాడు

ఆ గ్రామస్తుల ఆప్యాయతకూ ఆదరణకూ చంద్రశేఖర్‌కు మొదటి సారి కళ్ళలో నీళ్ళు తిరిగాయి

ఐదు గంటలకు కార్యక్రమం పూర్తయింది చుట్టు ప్రక్కల రెండు మూడు కిలో మీటర్ల పరిధిలో నాలుగు గ్రామాలున్నాయి ఆ గ్రామాల వివరాలు సేకరించడానికి అధ్యాపకులు వెహికల్స్ మీద బయలుదేరారు మిగిలిన విద్యార్థుల బాధ్యతంతా చంద్రశేఖర్‌కు అప్పచెప్పి

చంద్రశేఖర్ ఒక సామాన్య విద్యార్థి మధ్య తరగతి క్రిందిస్థాయి ఆర్థిక పరిస్థితి కష్టపడి పనిచేసే రకం ఏరకమైన కార్యక్రమమైనా చిత్తశుద్ధిగా అమలు పరిచేవాడు ప్రతీ విషయానికీ అతనేముందు అతని చొరవ చురుకుదనం యిట్టే పదిమందిని ఆకర్షిస్తుంది అడగక పోయినా అతనికే ప్రాధాన్యం యిస్తారు



# ఆనంద బాష్పాలు

లెక్చరర్లు సర్వే పూర్తి చేసుకొని తిరిగి వచ్చేసరికి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఓ విచిత్రమైన కార్యక్రమం అమలు జరిగింది

' సార్ మీరు అటు వెళ్ళగానే మేం మా దగ్గరున్న డబ్బాలకు కాగితాలు అతికించాం డబ్బా మూలో రూపాయి బిళ్ళ పట్టేంత రంధ్రం చేశాం

మన గ్రామం స్టేట్ యీరూట్‌లో అత్యంత కీలకమైంది యిక్కడ అన్ని బస్సులూ ఆగుతాయి ఎక్స్‌ప్రెస్ సర్వీసులతో సహా

ప్రతీ బస్‌లోకీ బ్యాచీల వారీగా ఎక్కేవాళ్ళం ఎవరికి తోచిన డబ్బు వాళ్ళు వేసేవాళ్ళు

ఒకరు అర్ధరూపాయి వేస్తే మరొకరు రూపాయి

ఒకరు రెండు మరొకరు ఐదు పది రూపాయలు వేసిన వాళ్ళు కూడా ఉన్నారు

ఎవరయ్యా యీపథకం చెప్పింది?

ఇంకెవరు సార్! మన చంద్రశేఖర్

ఐదు గంటల నుండి ఎనిమిది గంటల వరకూ వ్యర్ధమయ్యే కాలాన్ని యీ విధంగా మలిచి సహాయ సేకరణ చేసి నందుకు అనేక అభినంధనలు

ఆ చీకటిలోనే రోడ్ ప్రక్కనే టార్చిలైట్ వెలుగులో డబ్బాలు తెరిచి లెక్క పెడితే మూడు వందల రూపాయలు గంటకు వంద! అప్పటి కప్పుడు కవర్లలో పెట్టి వాటిని సీల్ చేసి సంతకాలు తీసుకున్నారు

జాతీయ సేవా శిబిర స్థలం నిర్మానుష్యమై పోయింది భారీ ఎత్తున సేకరించిన బియ్యం, పప్పు, చింతపండు, పాత దుస్తులు, విరాళాలతో కొన్ని దుస్తులు, గ్లాసులు, కంచాలు, గిన్నెలతో మూడు లారీలు బయలు దేరాయి పదిమంది లెక్చరర్లు, నూట యాభై మంది విద్యార్థులు వాళ్ళలో చంద్రశేఖర్ ఉంటాడన్నది జగమెరిగిన సత్యం!

వరద తాకిడికి గురియైన 'గౌరీనాథపురం' లారీలు చేరుకున్నాయి రోడ్డు ప్రక్కన నున్న ఆ గ్రామానికి అప్పటికే అధికార అనధికారులు సహాయం అందజేస్తున్నారు వరదలాగా అందరి సహాయం ఆగ్రామాన్నే ముంచెత్తుతోంది

అందరినీ లారీలు దిగవద్దని ఆదేశించి చంద్రశేఖర్, మరో విద్యార్థితో లెక్చరర్లు ఆ గ్రామంలోకి ప్రవేశించారు

తమ ననుసరించిన గ్రామ పెద్దలు జరిగిన నష్టాలను ప్రత్యక్షంగా వివరిస్తున్నారు గ్రామం మొదటే జనం కనిపించింది మోకాలి లోతు విస్తరించిన బురదతో గ్రామ వీధులు ఓ ప్రక్క జనం నడవడం చేత ఏర్పడిన కాలిబాట నింగిని చూచే ఎలక్ట్రిక్ స్తంభాలు కొన్ని భూమిని ముద్దు పెట్టుకునే ప్రయత్నంలో సఫలీకృతం చెందాయి నేల మీద పారాడుతున్న కరెంట్ తీగలు బలహీన మైన చెట్లెన్నో కూలిపోయాయి నేలమట్టమయిన పూరిళ్ళు

పదిమంది సైతం అతికష్టం మీద ఎత్తగలిగే ఓ చెట్టు మాను అలవోకగా వరదలో కొట్టుకు వచ్చి ఓ పెంకుటింటి కప్పు ఎక్కి కూర్చుంది మరో పెంకుటిల్లు తన మీద పూరి గుడిసె కప్పు కప్పుకొంది. బలమైన చెట్లపై కొమ్మల మధ్య దాచుకున్న గ్రామస్తుల సామాన్లు నీటిలో మునిగి పోవడం చేత పూర్తిగా మాడిపోయిన చెట్లు చెట్ల కొమ్మల చివర మిఠాయి పొట్లాల్లా వ్రేల్లాడుతున్న గడ్డి పరకలూ భూమ్మీద కుప్పలు పోసిన గడ్డి కుప్పలు నింగి కెగిరి కరెంట్ తీగలు యిళ్ళకప్పులూ అందుకున్నాయి

వీధిలోకి కొట్టుకొచ్చి కుళ్ళు వాసన కొడుతున్న మిర్చి బస్తాలు ధాన్యం బస్తాలు ఎన్నో దినసంబరాల మూటలు

ప్రకృతి సృష్టించి వెళ్ళిపోయిన ఆ భయానక బీభత్స దృశ్యం చంద్రశేఖర్ గుండెను కలచి వేసింది ఊరి చివరి వరకూ వెళ్ళి వచ్చారు ఊరికి దూరంగా రెండు కిలో మీటర్ల దూరంలో పిల్ల కాలువలా నెమ్మదిగా ఒదిగొదిగి ఏమీ తెలియని అమాయకురాలిలా గోదావరి దానిని చూస్తుంటే యింత బీబత్సాన్ని సృష్టించింది. యీగోదావరేనా అని అనుమాన మొస్తుంది

తమతో బాటు వచ్చిన ఆ వూరి పెద్దలు సలహా యిచ్చారు

బాబూ! రోడ్డు ప్రక్క గ్రామ మవడం చేత అందరూ యీ ఊరికే సహాయం చేస్తున్నారు అందరూ యిక్కడకే వస్తున్నారు దూరంగా పదిహేను కిలో మీటర్ల దూరంలో గంగాదరపురం వుంది ఇంతవరకూ ఒక్కరూ అక్కడకు వెళ్ళలేదు పదమూడు కిలో మీటర్లు నడిచి వెళ్ళాలి మోకాలి లోతు బురద! మీరు అక్కడకు వెళ్తే వాళ్ళను ఆకలి బాదల నుండి విముక్తులను చేసిన వాళ్ళవుతారు

అంతదూరం వెళ్ళగలుగుతామా సందేహం కలిగింది

ఆలోచించుదాం లారీలు వదలి పెట్టిన ప్రదేశానికి తిరిగి వస్తున్నారు

మాకు యివ్వకుండా తిరిగి వెళ్తారో ! నా కొడకల్లారా అంటున్నాడు ఒకడు ఎదురుపడి

'పోనీరా వీళ్ళిమన్నా మనకు సంవత్సరమంతా పెడతారా ప్రక్కవాడు అన్నాడు

"పెట్టినా పెట్టక పోయినా, నాయాల్ది యిక్కడ అగిన సరుకు యిక్కడ దిగాల్సిందే' త్రాగి వదరుతున్న వాళ్ళను చూచి గ్రామపెద్దలన్నారు

ఇదండీ వరస! ఎవరో ఒకళ్ళు రోజూ ఏదో యిస్తూనే వున్నారు ఇచ్చిన రెండు కిలోల బియ్యంలో ఓకిలో అమ్ముకుంటాడు దానితో ఓ వంద పుచ్చుకుంటాడు అదీ వాడి పని

అందరూ యిలాగే తయారయ్యారా

దాదాపు మెజారిటీ యింతే బాబూ!

అయితే మమ్మల్నిపుడేం చేయ మంటారు?

తక్షణం గంగాధరపురం వెళ్ళి పోవడమే సర్ చంద్రశేఖర్ సమాదానం చెప్పాడు


మరుక్షణంలో లారీలు గంగాధరపురం వైపు సాగిపోయాయి

నాలుగు కిలో మీటర్ల దూరంలో గెస్ట్‌హౌస్ అక్కడి నుండి అందరూ కాళ్ళకు బుద్ధి చెప్పాల్సిందే సూర్యుడు మెల్లగా పశ్చిమానికి జారి పోతున్నాడు సామాన్లన్నిటినీ గెస్ట్ హౌస్‌లో దింపి లారీలు వెనుకకు మరలాయి ఆరాత్రికి అక్కడే విశ్రాంతి

భోజనాలయ్యాయి కొన్ని గంటలు ఆటవిడుపు

మరునాడు ఉదయం తొమ్మిది గంటలు! నలుగురు లెక్చరర్లు మరో యిద్దరు విద్యార్థులతో గంగాదరపురం బయలుదేరారు సర్వే చేయడానికి!

గౌరీనాథపురంలో హెచ్చరికలన్నీ బాగా జ్ఞాపకం ఉన్నాయి ఏడుగురూ పాంటులు విప్పి లుంగీలు కట్టారు బాగ్ బాగేజీలు చంకన బెట్టారు తలా ఒక పొడవాటి గడను సంపాదించారు అక్కడ నుండే మొదలు ఎగుడు దిగుడుగా గుట్టలూ!



ఇరుప్రక్కలా దట్టమైన అడవి మోకాలి లోతు బురద! ప్రక్కన సన్నగా కాలిబాట

కొంత దూరం పోయేసరికి కాలి బాట కూడా అదృశ్యమై పోయింది ఇక బురద నుండే వెళ్ళాలి ముందుగా చంద్రశేఖర్ దారి తీశాడు గడను బురదలోకి దించాడు లోతు ఎక్కడ తక్కువ వున్నదీ తెలుసుకోవడానికి తక్కువ లోతు ప్రదేశంలో కాలు మోపాడు అడుగులు కొలుచు కుంటూ నడక సాగించాడు సరదాగా కబుర్లు చెప్తూ సాగిపోయే వాళ్ళకు పెద్దకష్టం అనిపించ, లేదు ఆ పదమూడు కిలో మీటర్ల బురద యాద దాన్ని!

గంగాధరపురం కనుచూపు మేరలో కొచ్చింది వరదకు గురియైన ప్రాంతాల ప్రజలంతా అక్కడే తల దాచుకుంటున్నారు దాదాపు పది వేల మంది పాకలు పందిళ్ళతో కాలక్షేపం టేకు చెట్లు ఎక్కువగా పెరిగే ఆ ప్రాంతంలో ఆ చెట్ల ఆకులే వారి యింటి కప్పులు

చంద్రశేఖర్ తనను తాను నమ్మలేకపోయాడు ఎక్కువ భాగం అక్కడకు వలస వచ్చిన వాళ్ళంతా గిరిజనులు శరీరం మీద గోచీ తప్ప అచ్ఛాదన లేని అమాయకులు నాగరికత కొద్ది కొద్దిగా విస్తరించడం చేత అక్కడ వరి సాగు జరుగుతుంది పుగాకు . వరి మిర్చి యివీ వాళ్ళ పంటలు ఎత్తైన ప్రదేశమవడం చేత పూర్తిగా ముంపుకు గురి కాలేదు పక్కా యిళ్ళు ఐదో పదో ఉంటాయి

ఓ పందిరి క్రింద వాళ్ళకు ఆశ్రయం దొరికింది పైన టేకు ఆకుల కప్పు మూడు మంచాలతో అడ్జస్ట్ కావాలి ఆ రాత్రికి ఆ గ్రామస్థులదే ఆతిథ్యం.

అందరూ నిద్రపోయినా . చంద్రశేఖర్‌కు నిద్ర పట్టలేదు ఆ ఊరిలో చూచిన పరిస్థితులు అతని ఆలోచనలు గోచీలు తప్పితే లేని దుస్తులు సూర్యచంద్రుల కాంతితో నిత్యకాపురం హెలికాప్టర్లు జార విడిచే పొట్లాల మీద జీవనం కడుపు నిండా తిని ఎంత కాలమైందో చంద్రుని కోసం ఎదురు చూచే చకోర పక్షులు స్వాతి చినుకు కోసం నిరీక్షించే ముత్యపు చిప్పలూ క్షణకాలం జ్ఞాపకం వచ్చాయి అన్నం మెతుకుల కోసం ఆ అభాగ్యుల ఎదురు చూపులకు

ఎపుడు నిద్ర పట్టిందో సూర్యుని కిరణాలు తట్టి లేపడం ఆలస్యం చంద్రశేఖర్ ఒక్కడే రెండెడ్ల బళ్ళను మాట్లాడుకొని గెస్ట్ హవుస్ చేరుకున్నాడు

భోజనాలయాయనిపించి సమీకరించిన సహాయాన్ని బళ్ళకెత్తించాడు అందరు కూడా ఎన్నో ఆటంకాలు

బండికి అరవై రూపాయలివ్వండి

మేము తెచ్చినవన్నీ మీ గ్రామస్థులకు పంచడానికేనయ్యా

అయితే మాత్రం మేము బండిని ఊరికే ఎందుకు తోలాలి

మీ గురించే గదయ్యా మేమంతా కష్టపడేది

మా పొట్ట కూటికి మేం కష్టపడొద్దా బాబూ!

అరవై రూపాయలంటే చాలా ఎక్కువ అంత డబ్బు కూడా లేదు

'పోనీ డబ్బు లేకపోతే బియ్యం కొలిచి యివ్వండి '

## చెల్లీ! దీపం వెలిగించు

చీకటి కడుపును చించే చిరుదీపం నీ ముంగిట
నిర్భయముగ వెలిగించు నిర్మలాత్రంతో చెల్లీ!

నీ దీపం మాతృకగా నిఖిల ప్రపంచాన కోట్ల
పుత్రిక లుదయించాలి పుడమి కడుపు చల్లగా

మలినాత్ములు రణదాహులు వెలిగించిన దీపాలతో
పుడమి తల్లి మేన కాక పుట్టి ఉడికి పోతున్నది

చెల్లీ! నీలా నిర్మల చిత్తులు కావాలి ప్రజలు
వెలిగించే దీపావళి వేడుక కూర్చాలి దరకు

పుడమితల్లి కాకతీరి పులకరించి నవ్వుతుంది
ఆ నవ్వుల తెలివెన్నెల అక్షయమై నిలుస్తుంది

—సూర్యదేవర రవికుమార్


# ప్రతి వారి ఇంటా ఉండవలసిన అపూర్వ గ్రంథాలు

| | | |
|---|---|---|
| ★శ్రీ వాల్మీకి రామాయణము (వచనము) ఉత్తరకాండతో కొమ్మిది భాగములు | రు | 155/ |
| ★శ్రీ మహాభాగవతము - వచనము మూడు భాగములు | రు | 90/ |
| ★శ్రీ దేవి భాగవతము - వచనము 12 గ్రంథములు | రు | 60/ |
| ★శ్రీ దేవి స్తుతి | రు | 18/- |
| ★ అశోక ఆంగ్లేయ వాణి (ఇంగ్లీషు తెలుగు) | రు | 28/- |
| ★ గాయకిలా ... | రు | 80/- |
| ★ వేమన పద్య రత్నాకరము (2500 పద్యములు, తాత్పర్యంతో) | రు | 28/- |
| ★ తెలుగు-ఇంగ్లీషు డిక్షనరి | రు | 75/- |
| ★ బృహత్ స్తోత్ర రత్నాకరము (పార్ట్ I & II దేవి, శివ) | రు | 60/- |
| ★ వాత్స్యాయన కామసూత్రాలు (బొమ్మలతో) | రు, | 20/- |
| ★ మొల్ల రామాయణము | రు | 15/- |
| ★ గీత గోవిందం అష్టపదులు చిత్రాలతో) | రు | 12/- |
| ★ శివపురాణము | రు | 10/ |
| ★ మాఘ పురాణము | రు | 7/- |
| ★ కార్తీక పురాణము | రు | 8/- |
| ★ ఆంధ్రుల చరిత్ర-సంస్కృతి | రు | 35/- |
| ★ శ్రీమదాంధ్ర మహాభారతము వచన కావ్యము (మూడు భాగములు, 18 పర్వములు) | రు | 325/- |
| ★ సుందరకాండము (తాత్పర్యముతో) | రు | 40/- |
| ★ సౌందర్యలహరి (... మూడు రంగుల అమ్మవారి ముఖచిత్రముతో) | రు | 65/- |
| ★ యోగాసనములు | రు | 9/- |
| ★ శ్రీమద్భగవద్గీత (తాత్పర్యం) | రు | 12/- |
| ★ స్తోత్ర కదంబము (94 స్తోత్రములు) | రు | 12/- |
| ★ వ్రతరత్నాకరము (15 వ్రతములు) | రు | 20/- |

దయయువారు అడ్వాన్సుతో ఆర్డరు పంపగోరుతాము

బాల సరస్వతి బుక్ డిపో

విద్యా విషయక ప్రచారకులు

నెం. 4, సుంకురామశెట్టి వీధి, మద్రాసు-1. Phone No 58892



# ఇ·వేమన·పద్యాలు




కడలిజూడ నలయి కడుచోద్యమై యుండు
మనసు జూడ భ్రమలు మతిగి యుండు
పరము జూడ మనసు పడుపాటు దట్టురా
విశ్వదాభిరామ వినుర వేమ

ఇక తప్పదనిపించింది సరేనని సామాన్లు బళ్ళ కెత్తించారు - బళ్ళు బయలుదేరాయి త్రోవ ఎలాంటిదో తెలిసింది చంద్రశేఖర్‌కే కనుక అతనే ముందు నడుస్తున్నాడు

మధ్యలో నడుం, వరకూ వచ్చే బురద! మనుషులైతే ప్రక్కదారిన వెళ్తారు గానీ బళ్ళు అదీ బరువున్న సామానులున్న బళ్ళు

అంత లోతు గుంటలోంచి బళ్ళను నెట్టందే బళ్ళు పైకి వెళ్ళవు. యువశక్తి ముందుకు అడుగు వేసింది 'దానికి చైతన్యం కలిపించింది చంద్రశేఖర్ అంత లోతును కూడా బళ్ళు సునాయాసంగా అధిగమించాయి

దారిలో మోకాలి లోతు ఏరు హాయిగా అందులో

## ఆనందబాష్పాలు

కాళ్ళు, చేతులూ మొహం కడుక్కున్నారు చుట్టూ పచ్చని ప్రకృతి కల్తీలేని ఆహ్లాదకరమైన గాలి వారి శ్రమదానానికి వింజామరలు వీస్తోంది సూర్యుడు పశ్చిమానికి చేరే సమయానికి బళ్ళు గంగాధరపురం చేరుకున్నాయి

టెంట్లు వేయడం పెట్రోమాక్స్ లైట్లు వెలగడం వంటలు తయారవడం క్షణాల్లో జరిగిపోయాయి

'నిద్ర సుఖం ఎరుగదనే' సామెత నిజమైంది అలసిపోయిన అందరికీ కళ్ళు తెరిచే సరికి తూర్పు తెలతెలవారుతోంది

కూలి పోకుండా మిగిలిన ఓ పెంకుటింటిని ఆశ్రమంగా చేసుకున్నారు

ధాన్య వస్త్ర దాన కార్యక్రమం మొదలైంది

ఆ గ్రామ ముఖ్యునిచే కార్యక్రమం ప్రారంభం చేయబడింది

బారులు తీరి నిలుచున్న గోచీలు ఒక ప్రక్క

చిరికి పోయిన చీరల బారు మరొక ప్రక్క చిన్న చిన్న గోచీలూ చిన్న నగ్నదేహాలూ మరో ప్రక్క అందరూ క్యూలో ఉండేటట్లు చూచే బాధ్యత వలంటీర్లది

ముచ్చటగా మూడు క్యూలు ముంచు కొచ్చిన ఆపద నుండి కొంచెం సేద దీరడాన్కి! ముంచిన గోదావరి బాధల నుండి ఓ దరి చేరడాన్కి!!

బస్తాలు తెరవబడ్డాయి ఐదు కిలోలు సరిపోయే రెండు గిన్నెలు ఎంచబడ్డాయి గ్రామ పెద్దల సహకారంతో కుటుంబాల వారీగా క్యూలో జనం విభజింపబడ్డారు

ఆడవాళ్ళ క్యూలో బియ్యం చీర అన్నం వండుకునే గిన్నె

మగవాళ్ళ క్యూలో ఓ ధోవతి పళ్ళెం గ్లాసు చింతపండు వగైరా సంభారాలు

చిన్నపిల్లల క్యూలో సేకరించిన చిన్నపిల్లల దుస్తులు వారి కోసం కొన్న బిస్కట్లు

నెమ్మదిగా క్యూలు జరుగుతున్నాయి అందుకున్న ఐదు కిలోల బియ్యానికి అయిదు రెట్లు ఆనందం చీరా ధోవతులు మిగిలిన వానికి నూటికి రెండు వందల శాతం సంతోషం అందరి ముఖాలలో ముప్పిరి గొనడం చంద్రశేఖర్‌కు కనిపించింది

ఎంత సల్లని చేతులు బాబూ? మీరొక్కరే యిన్నాళ్ళకు మాకు కడుపు నిండా బువ్వెడు తున్నారు

ఎంత సల్లని సూపులు బాబూ! కప్పుకోడానికి ఓ చీర యిచ్చారు

ఎంత సల్లని మనసులు బాబూ! గిన్నె, కంచం యిచ్చారు

ఎంత సల్లని మధుసులు బాబూ! మా మీన యింత జాలి సూపిత్తున్నారు

మీరు మడుసులు కాదు బాబూ! మీ కడుపున పుట్టినా మీ ఋణం తీర్చుకోలేము

ముకుళించిన ఎండిపోయిన హస్తాలు ఓ వైపు

దగ్గరకు చేరిన రెండు పగిలిపోయిన గాజుల చేతులు ఓ వైపు

నమస్కరిస్తోన్న చిన్నారి చేతులో వైపు

పేరు పేరునా వీడ్కోలు తీసుకొంటుంటే

తడి ఆరిపోయిన ఆ కాళ్ళల్లో అనాలోచితంగా ఆవరించిన చెమ్మను చూస్తోంటే చంద్రశేఖర్ కళ్ళ వెంట గిర్రున నీళ్ళు తిరిగాయి!

చెక్కిళ్ళ మీద నుండి జారబోయే ఆ నీటి బిందువులను అతడు తుడుచుకోలేదు

అవి అమూల్యమైన ఆనంద బాష్పాలు! ఆణి ముత్యాలు!!

**అంకితం :మా శీలం సిద్ధారెడ్డి అండ్ జ్యోతి కళాశాల జాతీయ సేవకులకు!** □